తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జులై 15, 2025 | సంపుటి-1 సంచిక-215 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily



# ఏడుపాయలల్లో... అరాచకం!

- రోడ్డుపైనే జంతుబలులు
- అసాంఘిక చర్యలకు కేంద్రంగా లాడ్జీలు
- కబేలా ఉన్నా ఆరుబయటే జంతుబలి
- అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం
- అనుమతులు లేని రెస్ట్ రూములు
- ఆలయ ప్రాంగణంలో అపరిశుభ్రత
- అధికారుల మౌనం ఎందుకో ?
- పలు శాఖల పాత్రపై అనుమానాలు
- పూర్వ వైభవం కోసం డిమాండ్

వివరాలు 3లో

## చోద్యం చూస్తున్న అధికారగణం

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత ఆలయం వద్ద అరాచకం రాజ్యమేలుతోంది. భక్తుల సౌకర్యార్థం, పారిశుద్ధ్య నియంత్రణకు లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఆధునిక కబేలా అందుబాటులో ఉన్నప్పటికీ, కొందరు ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌ల యజమానులు నిబంధనలను బేఖాతరు చేస్తూ రోడ్డు పక్కనే యథేచ్ఛగా జంతుబలులు చేస్తున్నారు. ఇష్టానుసారంగా సాగుతున్న ఈ అక్రమ జంతు బలులు, వాటి వ్యర్థాలతో ఏడుపాయల ఆలయ పరిసరాలు తీవ్ర దుర్గంధంతో నిండిపోయి, భక్తులకు నరకం చూపుతున్నాయి. ఆలయ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యంపై భక్తులు, స్థానికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది... ఇంత జరుగుతున్నా అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో తెలియడం లేదు.

(పాపన్నపేట-సిరిన్యూస్)





## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- నియోజకవర్గ కాంగ్రెస్ నేతలకు గాంధీభవనలో సమావేశం

4

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్పంచు, ఎంపీటీసీ, జడ్పిటిసిలను వంద శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.

నర్సాపూర్, (సిరి న్యూస్)

## పిన్ చెరువు ప్రక్షాళనకు చర్యలు

చెరువును సందర్శించిన ఎంపీడీవో

సిరి కథనానికి స్పందించిన అధికారులు



2

## సాగునీటిని విడుదల చేయాలి

- సింగూరు నుండి ఘనపూర్ ప్రాజెక్ట్ కు నీళ్లివ్వాలి
- లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు నిర్వహిస్తాం
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

7






## ప్రహరీ లేక పరేషాన్

నాగసానిపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దశాబ్దాలుగా ప్రహరీ గోడ లేక తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ఇది కేవలం సౌకర్యాల కొరతే కాదు, విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా, వారి భవిష్యత్తుకు అడ్డుగా మారింది. ఈ పరిస్థితి విద్యార్థులకు నరకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- పాపన్నపేట, (సిరి న్యూస్)

- అభద్రతలో పాఠశాల విద్యార్థుల భవిత!
- విష సర్పాలు, కోతుల బెడద
- శ్మశానానికి ఆనుకుని మూత్రశాలలు
- భయంతో వణికిపోతున్న చిన్నారులు!
- ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్!

4

## యువతకు ఉపాధి కల్పించాలి

- వన మహోత్సవం శాఖల వారి టార్గెట్ పూర్తిచేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- 14 నుండి 18 వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు
- మండల ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు వసతి గృహాలు తనిఖీ చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

11



# నిర్లక్ష్యం నీడలో ఇరిగేషన్ శాఖ?



- సమస్యలు చూడరు పరిష్కారం చూపరు
- పనులు మంజూరు చేయాల్సింది మేము కాదు
- ఆ కమిటీ నిర్ణయానికే అంటూ చేతులెత్తేస్తున్న వైనం?

**టేక్మాల్ జులై 14: ( సిరి న్యూస్ )** టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో చెరువు కుంటలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అధికారులు పనులు చేయాల్సింది మేము కాదు అంటూ చేతులెత్తిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారుల తీరు ఔరా అనిపిస్తుంది. మండల పరిధిలోని ఆయా చెరువు కుంటల్లో ప్రమాదక భరితంగా చెరువులు కుంటల వద్ద ముళ్ళ కంపలు పిచ్చి మొక్కలు ఉన్నాయన్న విషయాన్ని అధికారులకు పలుమార్లు తెలిసినప్పటికీ వచ్చి చూశారే తప్ప సమస్య పరిష్కారం చూపలేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదనను వెలగక్కారు. సర్మన్ కుంట గ్రామ పంచాయతీ పరిధిలో కుంట చెరువు బుంగ పడింది. హౌసలోని కుంట క్రింద ఆయకట్టు కాలువ కూలిపోయి వ్యవసాయానికి వెళ్లే నీరు కాలువ మరమ్మత్తులు చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారిలను మొరపెట్టుకున్నిరైతులు సంవత్సరం గడుస్తున్నాకానీ ఇప్పటివరకు మరమాతులు చేపట్టకపోవడం వారి అవివేకానికి నిదర్శనం అనే చెప్పాలి. ఈనెల 12వ తేదీన సిరి దినపత్రికలో ప్రమాద భరితంగా చెరువులు కుంటలు అనే శీర్షికతో ప్రచూరించిన కథనానికి ఇరిగేషన్ అధికారులు సిరి ప్రతినిధికి ఫోన్ చేసి అలా ఎందుకు రాశారు. అని నిలదీసే విధంగా ప్రశ్నించడం హాస్యాస్పదం. మరి సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని ప్రశ్నించగా ఆ పనులు చేయాల్సిందే మేము కాదు అంటూ ఇరిగేషన్ శాఖ లో డిఈ స్థాయిలో కమిటీ నిర్ణయం మేరకే పనులు జరుగుతాయని చేతులెత్తేసిన ఇరిగేషన్ శాఖ అధికారి తీరు. ఇది. టేక్మాల్ మండలంలో ఎప్పుడు చూసినా అధికారుల జాడ కానరాదు. మండల కేంద్రానికి చుట్టం చూపుగా వంతులవారీగా విధులకు హాజరవుతూ మమ అనిపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సమస్యలు ఉన్నాయంటూ పత్రికల్లో కథనాలు వస్తే సంఘటన స్థలాన్ని సందర్శించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అధికారులు తూతూ.. మంత్రంగా విధులకు హాజరైతు మమ అనిపిస్తూ సమస్యలను యధాతథం చేస్తూ రైతాంగాన్ని ఆ సమస్యల వలయంలో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారన్నది కాదనలేని నిజం. కాగా ఉన్నది ఉన్నట్టు అంటే ఉలిక్కిపడ్డట్టు , ఇదిగో సమస్యలు అంటే ఇదిగో అదిగో చేస్తున్నామంటూ కాలయాపన చేస్తున్నారు. అధికారులు. కార్యాలయాల్లో కూర్చొని జీతాలు తీసుకుంటూ రైతుల సమస్యలు పక్కన పెట్టి నిర్లక్ష్యపు నీడలో నిద్రిస్తున్న అధికారులు ఇందుకు ఉదాహరణ టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో నీ చెరువులు కుంటల మరమ్మత్తులు చేయించక ఎనిమిదేళ్లు నిరీక్షించిన సంఘటనలే ఉదాహరణ కాకపోదు. ఈ విషయాన్ని ఆయా పత్రికల్లో వార్తలు వస్తే అక్కడికి వచ్చి చూసి వెళ్లడమే తప్ప ఆ సమస్యకు సత్వర పరిష్కారం చూపిన దాఖలాలు లేవనే చెప్పాలి. 8 ఏళ్ల తర్వాత ఇటీవల ఆ పనులకు మోక్షం కలిగి పనులు జరుపుతున్నారని గ్రామస్తులు చెప్పారు. ఇలా చెప్పుకుంటూ పోతే టేక్మాల్ లో చాలానే ఉన్నాయని చెప్పక తప్పదు. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యపు విధులను వీడి రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల రైతులు కోరుతున్నారు.



## పిన్ చెరువు ప్రక్షాళనకు చర్యలు

### చెరువును సందర్శించిన ఎంపీడీవో

**వెల్దుర్తి, జులై 14(సిరిన్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలోని పిన్ చెరువును రెండు రోజుల్లో చెత్తాచెదారం తొలగించి ప్రక్షాళన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఈనెల 8న సిరి దినపత్రికలో చెరువులో చెత్త ఎవరిది..? అనే శీర్శికన వచ్చిన కథనానికి ఇరిగేషన్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు చెరువును సందర్శించారు. చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని రెండు రోజుల్లో తొలగించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. చెరువులో చెత్తను ఎవరైనా పారబోస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాగునీటి వనరులను చెడగొట్టే విధంగా ఎవరూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల డెవలప్మెంట్ అధికారి ఉమాదేవి, ఇంచార్జ్ ఎం పి ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఏ ఈ శ్రీకాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## పట్టపగలే విద్యుత్ వెలుగులు

- పంచాయతీ పై కరెంటు బిల్లుల భారం

**మనోహరాబాద్, జులై 14. సిరి న్యూస్ :** పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం మూలంగా మండల కేంద్రమైన మనోహరాబాద్ లో సోమవారం పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. దీంతో గ్రామపంచాయతీకి కరెంటు బిల్లుల భారం పెరిగిపోతుందని పలువురు వాపోతున్నారు. ఓ పక్క గ్రామపంచాయతీలో నిధులు లేక అరకోర వసతులలో ములుగుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరగడం లేదు. మరోపక్క పట్టపగలే వీధి దీపాలు వెలగడంతో విద్యుత్ బారం పెరిగిపోతుంది. ఎప్పటికైనా ఈ విద్యుత్ బిల్లులు తీర్చాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలపైనే ఉంది. అలాంటప్పుడు అధికారులు పర్యవేక్షించి ఇలాంటి లోపాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



## విద్యార్థిని అదృశ్యం



**చేగుంట జులై 14,సిరి న్యూస్ ::** కస్తూర్బా పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థిని (16) గ్రామం హంగేర్ల, మండలం కోటగిరి, జిల్లా నిజామాబాద్, పాఠశాలలో బాలిక వారం రోజులుగా అదృశ్యం కావడం కలకలం సృష్టించింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్, జిల్లా, హంగ్రీ గ్రామానికి చెందిన విద్యార్థిగా గుర్తించారు. విద్యార్థినికి తండ్రి లేకపోవడంతో, తల్లి మతిస్థిమితం బాగా లేక, బాలిక పెద్దమ్మ, మేనమామ కలిసి చేగుంట పరిధిలోని, రెడ్డిపల్లి బీడీ కాలనీలోని,గల కేజీబీవీలో చేర్పించారు. ఆ విద్యార్థినికి మేనమామ అంటూ ఓ వ్యక్తి ఏడవ తేదీన కాలేజీ నుండి తీసుకెళ్లాడు. ఆ విద్యార్థిని ఆచూకీ తెలియకపోవడంతో మిస్టరీగా మారిపోయింది. ఈ విషయంపై పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీ వాణి, ఉపాధ్యాయులు చేగుంట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్, నగేష్, జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్, సాయంత్రం 4 గంటల నుండి 4:45 నిమిషాల వరకు పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం పాఠశాలలో ఉన్న సిబ్బందితో చర్చించారు, ఇట్టి విషయంపై చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది.





# ఏడుపాయల్లో... అరాచకం!

## చోద్యం చూస్తున్న అధికారగణం

- రోడ్డుపైనే జంతుబలులు
- అసాంఘిక చర్యలకు కేంద్రంగా లాడ్జీలు
- కబేలా ఉన్నా ఆరుబయటే జంతుబలి
- అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం
- అనుమతులు లేని రెస్ట్ రూములు
- ఆలయ ప్రాంగణంలో అపరిశుభ్రత
- అధికారుల మౌనం ఎందుకో ?
- పలు శాఖల పాత్రపై అనుమానాలు
- పూర్వ వైభవం కోసం డిమాండ్

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత ఆలయం వద్ద అరాచకం రాజ్యమేలుతోంది. భక్తుల సౌకర్యార్థం, పారిశుద్ధ్య నియంత్రణకు లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఆధునిక కబేలా అందుబాటులో ఉన్నప్పటికీ, కొందరు ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌ల యజమానులు నిబంధనలను బేఖాతరు చేస్తూ రోడ్డు పక్కనే యథేచ్ఛగా జంతుబలులు చేస్తున్నారు. ఇష్టానుసారంగా సాగుతున్న ఈ అక్రమ జంతు బలులు, వాటి వ్యర్థాలతో ఏడుపాయల ఆలయ పరిసరాలు తీవ్ర దుర్గంధంతో నిండిపోయి, భక్తులకు నరకం చూపుతున్నాయి. ఆలయ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యంపై భక్తులు, స్థానికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది...ఇంత జరుగుతున్నా అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో తెలియడం లేదు.

(పాపన్నపేట-సిరిన్యూస్)

### అక్రమార్కుల రాజ్యం...అధికారుల మౌనం..తెరవెనుక శక్తులెవరు ?

ఏడుపాయల ప్రాంతంలో నిత్యం ఇలాంటి అక్రమ జంతుబలులు జరుగుతున్నా, వ్యర్థాల వల్ల దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులు మాత్రం ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌లు నడుపుతున్న వారికి ఏ నిబంధనలు వర్తించవా? ఆలయం వద్ద లాడ్జీలు, రెస్ట్ రూమ్‌లుకు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి? అంటే వీరి వెనుక ఏ అదృశ్య శక్తులు ఉన్నాయో అనే సందేహాలు ఇప్పుడు ఏడుపాయలలో చర్చనీయాంశంగా మారాయి. అధికారుల మౌనం అనేక అనుమానాలకు తావిస్తోంది.







### కబేలా ఉన్నా లేనట్టే!

మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో మెదక్ పట్టణానికి చెందిన దాత లింగోజి, అత్యాధునిక కబేలాను నిర్మించినా, ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌ల యజమానులు తమ వ్యాపార ప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ఆలయ నిబంధనలను తుంగలో తొక్కుతూ, తమ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌ల ముందు, రోడ్డు పక్కనే మేకలు, గొర్రెలను బలిచ్చి, వాటి వ్యర్థాలను అక్కడే వదిలేస్తున్నారు. ఆలయ పవిత్రతను దెబ్బతీసే విధంగా సాగుతున్న ఈ అక్రమాలు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. అయితే ఏడుపాయల్లో కబేలా నిర్మించినా అలంకార ప్రాయంగా మారిందని వాపోతున్నారు.

### దుర్గంధం, దోమల బెడద...

జంతు వ్యర్థాల వల్ల వెదజల్లుతున్న తీవ్ర దుర్వాసనతో ఏడుపాయల ఆలయ పరిసరాలు భరించలేని విధంగా మారాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ అపరిశుభ్రత వల్ల దోమల వ్యాప్తికి కారణమవుతూ, ఏడుపాయలకు వచ్చే వేలాది భక్తుల ఆరోగ్యానికి పెనుముప్పుగా తయారయింది. పవిత్రమైన ఆలయ ప్రాంగణం అపరిశుభ్రతకు నిలయంగా మారడం సిగ్గుచేటని విమర్శిస్తున్నారు. ఆలయ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం దారుణమని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు ?

ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెస్ట్ రూమ్‌లు, లాడ్జీల లోపల ఏమి జరుగుతుందో పర్యవేక్షించే నాథుడు లేకపోవడంతో, వీటిని అక్రమాలకు వాడుకుంటున్నారని స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పేకాట ఆడుతూ జూదారులు అరెస్టు కావడం, ఇటీవల జూదారులు అరెస్టు కావడం, ఈ మధ్యలో జరిగిన కారు ప్రమాదంలో మైనర్ బాలిక మృతి చెందడం, మైనర్ బాలురు పాల్గొనడం వంటి సంఘటనలు ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. మొత్తం మీద ఏడుపాయల ఆలయ పరిసరాలలో ఉన్న ప్రైవేట్ లాడ్జీలు, రెస్ట్ రూమ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఇది అక్రమార్కుల రాజ్యంగా మారిందని తెలుస్తోంది. తక్షణమే ఉన్నతాధికారులు, దేవదాయ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం స్పందించి ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని భక్తులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రహరీ లేక పరేషాన్





- అభద్రతలో పాఠశాల విద్యార్థుల భవిత!
- విష సర్పాలు, కోతుల బెడద
- ప్రాణాలతో చెలగాటం!
- శ్మశానానికి ఆనుకుని మూత్రశాలలు
- భయంతో వణికిపోతున్న చిన్నారులు!
- గ్రామస్తుల ఆవేదన
- ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్!

**నాగుసానిపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దశాబ్దాలుగా ప్రహరీ గోడ లేక తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ఇది కేవలం సౌకర్యాల కొరతే కాదు, విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా, వారి భవిష్యత్తుకు అడ్డుగా మారింది. ఈ పరిస్థితి విద్యార్థులకు నరకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

**- పాపన్నపేట, (సిరి న్యూస్)**

### ప్రవారి గోడ సోలార్ ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టాలి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన

నాగుసానిపల్లి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉన్నతాధికారులను, పాలకులను ఈ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే ప్రహరీ గోడ సోలార్ పెన్సింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే, విద్యార్థుల చదువులు ప్రమాదంలో పడి, ఈ గ్రామం విద్యాపరంగా వెనుకబడిపోయే ప్రమాదం ఉంది.

### సెలవు రోజులలో పశువుల పాకగా మారిన పాఠశాల ఆవరణ

సెలవు రోజుల్లో పాఠశాల ఆవరణ పశువుల పాకను తలపిస్తోంది. ఆవులు, మేకలు, కుక్కలు పాఠశాల భవనంలోనే తిష్ట వేస్తున్నాయి. ప్రవారి గోడ నిర్మించకపోవడం.. అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల చదువు పట్ల వారి అలసత్వాన్ని స్పష్టంగా చాటుతోంది. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టకపోవడం దారుణం.

### విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కోతులు విష సర్పాల సంచారం!

అటవీ సరిహద్దులో ఉన్న ఈ పాఠశాలలో ప్రహరీ గోడ లేకపోవడంతో కోతులు, విష సర్పాలు నిత్యం పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నాయి. తరగతులు జరుగుతున్న సమయంలోనూ పాములు లోపలికి రావడం కోతులు విద్యార్థులను, గాయపరుచడం వల్ల తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. పిల్లల ప్రాణాలకు గ్యారెంటీ లేని ఈ వాతావరణం వారి విద్యాభ్యాసానికి తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. ఇది కేవలం విద్యా సమస్య కాదు, భద్రతా సమస్య.

### స్మశాన వాటిక వద మూత్ర శాలలు: భయపడుతున్న విద్యార్థులు!

ప్రహరీ గోడ లేకపోవడం వల్ల స్మశాన వాటిక పాఠశాల ఆవరణకు ఆనుకుని ఉండటం వలన కాలుస్తున్న మృతదేహాలను చూసి విద్యార్థులు భయపడి మూత్రం ఆపుకోవలసిన పరిస్థితి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భయానక వాతావరణం వారి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

### ఆదివారం వస్తే చాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా!

ఆదివారం వస్తే చాలు ఏడుపాయలకు వచ్చిన భక్తులు ప్రవారి గోడ లేకపోవడంతో వంట వార్పులు చేసుకొని ప్లేట్లు గ్లాసులు తో పాటు మద్యం సీసాలు పగలగొట్టి వెళ్లడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అని చెప్పవచ్చు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం, గేటు లేని పరిస్థితి కారణంగా రాత్రి వేళల్లో ఆకతాయిలకు ఇది సురక్షితమైన ఆశ్రయంగా మారుతోంది. రాత్రివేళల్లో పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు జరగడం విద్యార్థులు, ఉపాధ్యాయులను భయాందోళనకు గురిచేస్తోంది. తాగిన మందు సీసాలను అక్కడే పగలగొట్టిన ఘటనలు, విద్యాసంస్థకి సంబంధించిన వస్తువులను ధ్వంసం చేయడం వంటివి పలుమార్లు చోటు చేసుకున్నాయి. విద్యార్థుల భద్రతకు తీవ్రంగా ముప్పుగా మారుతున్న ఈ పరిస్థితిని ఎన్నిసార్లు గుర్తించినా ఇప్పటి వరకు ఎటువంటి నిర్దిష్ట చర్యలు చేపట్టకపోవడం స్థానికుల ఆగ్రహానికి దారితీస్తోంది.








- ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**నర్సాపూర్, జులై 14 (సిరి న్యూస్) :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల వారీగా కాంగ్రెస్ నాయకులతో సోమవారం గాంధీ భవన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి పోటీ చేసిన నీలం మధు ముదిరాజ్,రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్,మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్లా వరప్రసాద్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థాగత పార్టీ నిర్మాణం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల పై సమావేశంలో చర్చించినారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచుల ను ఎం పీ టీ సీలను జడ్పిటిసి లను వంద శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని దానికి ప్రణాళికలను సిద్దం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పాల్గొనారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లే కార్యాచరణ రూపొందించుకోవాలని ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను దశల వారికి అమలు చేస్తున్నామని ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, భూ భారతి, రైతుల రుణమాఫీ, రైతు భీమా, అమలు చేయడంతో పాటు పెన్షన్లు కొత్త రేషన్ కార్డుల జారీ సన్నబియ్యం, వరి ధాన్యం కొనుగోలు, సన్న వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం అని . కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని అభివృద్ధిని కార్యక్రమాలను ప్రజలకి వివరించాలని ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం గత 18 నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకపోవాలని కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామ,మండలాలలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కృషి చేయాలని కోరారు.

# ఆటలాడేదెలా?



**నారాయణఖేడ్ జూలై 14 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణ నడి బొడ్డున మినీ స్టేడియం చుట్టూ నాలుగు రహదారులు మధ్యలో మినీ స్టేడియం ఎప్పుడు వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు వాటి మధ్యనే క్రీడాకారుల ఆటలు, దీంతో ఇబ్బందులకు గురవుతున్న క్రీడాకారులు ఇలా అయితే ఆటలాడేదేలా అంటున్న క్రీడాకారులు, అసలే పట్టణంలో ఇదొక్కటే క్రీడా మైదానం అది అరకుర స్థలం చుట్టూ ప్రభుత్వ ఆఫీసులు సరిపడా స్థలం లేదు. ఉన్న అరకొర మినీ స్టేడియంలో కనీస సౌకర్యాలు లేవు పట్టణంలోని తాసిల్దార్ ఆవరణలో ఉన్న మినీ స్టేడియంకు నాలుగు రహదారులు ఉన్నాయి. ఓల్ తాసిల్దార్ ఆఫీస్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఫారెస్ట్, ఇరిగేషన్ నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్, గ్రంథాలయం, అగ్నిమాపక కేంద్ర ఇన్ని కార్యాలయాలకు వెళ్లాలంటే ఈ గ్రౌండ్ లో నుండే మధ్యలో ఈ మినీ స్టేడియం ఉండడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతు ఉంటాయి. ప్రతి సమావేశంలో నాయకులు అధికారులు విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని సూచిస్తారు. కానీ ఆచరణలో మాత్రం ఎవ్వరు పట్టించుకోరు. 2012 జనవరి 13వ తేదీన పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన దివంగత మాజీ ఎమ్మెల్యే శివరావు షెట్కర్, స్మారక టోర్నీకి అప్పటి కాంగ్రెస్ ఎంపీ, ఇప్పటి ప్రస్తుత ఎంపీ, సురేష్ కుమార్ సెట్కార్, ముఖ్య అతిథిగా హాజరై స్టేడియంలో మాట్లాడారు. ఎడమ భాగంలో కూర్చోవడానికి నాలుగు రహదారులకు గేట్లు వాలీబాల్ గ్రౌండ్లు స్టేడియం పక్కన జిమ్ మరుగుదొడ్లు సౌకర్యం రాత్రిపూట ఆడటానికి లైట్లు ఏర్పాటు చేస్తామని ఆమె ఇచ్చారు. ప్రేక్షకులకు కూర్చోవడానికి సౌకర్యంతో పాటు నాలుగు మూలల గేట్లు





ఏర్పాటు చేయడానికి రూ.5 లక్షల తమ సొంత నిధుల కింద విడుదల చేశారు. పైన ప్రేక్షకులు కూర్చోవడానికి స్థలం కింద సెట్టర్లు ఏర్పాటు చేసి నాలుగు రహదారులకు గేట్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ గేట్లు అన్ని పనికి రాకుండా పోయాయి. నేటికి 15 సంవత్సరాలు గడుస్తున్న వాటికి ఎలాంటి మరమ్మత్తులు లేవు క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించడం కూడా కల్పించడం లేదు. మధ్యలో బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలకు దగ్గరవుతున్న ఇప్పుడు మళ్లీ ఎంపీగా సురేష్ కుమార్ సెట్కార్, ఎమ్మెల్యేగా సంజీవరెడ్డి ఉన్నారు. ఇప్పటికైనా ఈ ఇద్దరు నాయకులు ఈ గ్రౌండ్ కి నిధులు కేటాయించి సుందరీకరించాలని నారాయణఖేడ్ క్రీడాకారులు క్రీడ అభిమానులు కోరుతున్నారు.

## నేషనల్ స్థాయికి ఎదగాలన్న ఆశలు అడియాశలేనా..

ఇక్కడి క్రీడాకారులు నేషనల్ స్థాయికి ఎదగాలని ఆశించిన విద్యార్థులకు నాయకులు కనీస సౌకర్యాలు కల్పించడంలో మగ్గుచూపడం లేదు ప్రస్తుతం విద్యార్థులు క్రీడాకారులు ఎండలో ఆడిన ఆటగాళ్లకు సేద కోసం స్థలం లేదు టెంట్లు వేసి సేద తీరుతున్నారు. ఆట ఆడే సమయంలో వాహనాలు మధ్యలో తిరగడంతో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వాహనాల రాక రద్దీ పెరగడంతో విద్యార్థులకు ఆటలాడుకోవడానికి ఇబ్బందిగా మారింది. అసలే నారాయణఖేడ్ పట్టణంలో ఇది ఒకటే గ్రౌండ్ ఇది కాస్త ఇలా మారడంతో క్రీడాకారులు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు.



# శిథిలావస్థలో ప్రయాణ ప్రాంగణం

పట్టించుకోని అధికారులు




**శివంపేట్ జూలై 14(సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని చెంది మరియు ఉసిరిక పల్లి ప్రయాణ ప్రాంగణం లో స్లాబ్ మరియు సజ్జ పిల్లర్ కూలిపోయి శిథిలావస్థలో ఉంది. ప్రజా ప్రతినిధులు అధికారులు ఉదాసీనత కారణంగా ఉసిరిక పల్లి చంది ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు వానొచ్చిన ఎండలు మండిన రోడ్లపైనే నిలబడాల్సిందే. కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారు . చంటి పిల్లలు వృద్ధుల పరిస్థితి మరి దారుణం. సుమారు రెండు దశాబ్దాలు క్రితం లక్షల వ్యయంతో నిర్మించడం జరిగింది. శిథిలావస్థకు చేరిన తర్వాత ప్రయాణికులు వెళ్లిన దాకాలు లేవు . దీన్ని ప్రాంగణమంతా చెట్లు బాగా ఏపుగా పెరిగి ఒక అడవిలో దర్శనమిస్తుంది .ప్రయాణికులకు నీడ సౌకర్యం లేక అసౌకర్యానికి గురవుతున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టీసీ ఉన్నత అధికారులు ఈ ప్రయాణ ప్రాంగణం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# అధ్వానంగా క్రీడా ప్రాంగణాలు

**చేగుంట జులై 14,సిరి న్యూ :** గ్రామాల్లోని యువత, విద్యార్థిని, విద్యార్థులకు, ఆటలతో, ఆరోగ్యమైన జీవితం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం, 2022 జులై లో తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాంగణాల పేరుతో క్రీడా మైదానాలను ఆర్భాటంగా ప్రారంభించింది, క్రీడా మైదానాల్లో, వాలీబాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, కోర్టులతోపాటు, వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు, అందులో భాగంగా చేగుంట మండలంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీలలో 23 క్రీడ మైదానాలు 50వేల రూపాయలు నుండి 70 వేల రూపాయలు వరకు వ్యయం వేచించి క్రీడ మేధానాలు ఏర్పాటు చేశారు, అంతవరకు బాగానే ఉన్నా, వాటిని ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టించుకోకపోవడంతో, వాటి నిర్వహణ ఆయా గ్రామపంచాయతీలో అధ్వానంగా మారింది, అప్పుడు బోర్డులు ఏర్పాటు చేసి వదిలి వేయడంతో, ఇప్పుడు పలుచోట్ల క్రీడా ప్రాంగణాలు, నిరుపయోగంగా కనిపిస్తున్నాయి, చేగుంట మండల పరిధిలోని చాలా గ్రామాలలో ఊరికి రెండు కిలోమీటర్ల దూరాన క్రీడా ప్రాంగణాలు ఉండడంతో, ఆడుకునేందుకు, యువకులు, విద్యార్థిని విద్యార్థులు, ఎవరు ముందుకు రావడం లేదు, వీటి ఆలన,పాలన, పూర్తిగా కరువు అవడంతో అక్కడ పిచ్చి మొక్కలు పెరిగి, ఆటలకు పనికి రాకుండా దర్శనమిస్తున్నాయి, పలు గ్రామాలలో, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన రోజు నుండి ఇప్పటివరకు, ఒక రోజు కూడా క్రీడాకారులు వచ్చి ఆడిన దాఖలాలు లేవు, ఇప్పటికైనా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలతోపాటు, క్రీడాకారులకు, అందుబాటులో ఉండేలా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు కోరారు..






# కేంద్ర బృందానికి సరైన వివరాలు ఇవ్వండి




- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట కలెక్టరేట్, జూలై 14 (సిరి న్యూస్) :** జిల్లా పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి అందుబాటులో ఉండి వివరాలను క్షేత్రస్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన పథకాల పరిశీలనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జోసెఫ్,వినోద్ ల నేతృత్వంలో జిల్లాకు వచ్చిన బృందం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యి జిల్లాలో వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాల్సిన వివిధ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధిశాఖ పంపించిన బృందం సోమవారం నుండి ఈ నెల 24వ తేదీ వరకు జిల్లాలోని బెజ్జంకి, అక్కన్నపేట,కొమరవెల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంఎన్ఆర్ఇజిఎస్, పించన్లు,వాటర్ షెడ్,గ్రామీణ సడక్ యోజన,పీఎం ఆవాస్ యోజన,గ్రామపంచాయతీలు, తదితర పన్నెండు రకాల పథకాల అమలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి,కేంద్ర ప్రభుత్వ గ్రామీణభివృద్ధి శాఖకు అందజేస్తారని ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, ఏపీవోలు సంబంధిత ఇతర అధికారులు అందుబాటులో ఉండి,జిల్లాలో అమలవుతున్న సంబంధిత పథకాలను క్షేత్రస్థాయిలో చూపించి వివరాలను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ అమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పిడి హౌసింగ్ దామోదర్ రావు, ఎల్డిఎం హరిబాబు, పంచాయతీరాజ్ ఇఇలు చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారులు, డిఆర్డిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అవగాహన లేని సీఎం తెలంగాణకు అవసరమా?

- గత ప్రభుత్వంలో మొగులుకు ముఖంపెట్టి చూడాల్సిన అవసరమే లేకుండే
- ఇప్పుడు వర్షం కోసం రైతు ఎదురుచూడాల్సిన పరిస్థితి
- రేవంత్ పాలనలో తెలంగాణ ఎడారిలా మారింది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం ఫైర్



**సిద్దిపేట ప్రతినిధి, జూలై 14 (సిరి న్యూస్) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ సమాజం పట్ల.. వనరుల పట్ల.. ఇతర వసతుల పట్ల ఏమీ అవగాహన లేదని, ఇలాంటి చేతగాని ముఖ్యమంత్రి తెలంగాణకు అవసరమా అంటూ సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీహరి యాదవ్, కోల రమేష్ గౌడ్ లు మండిపడ్డారు. మండుటెండల్లో సైతం బిఆర్ఎస్ ప్రభుత్వం మత్తల్లు దూకిపిస్తే..ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిలా మారుస్తుందని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడారు. కల్లపల్లి పంప్ హౌస్ వద్ద నీటి ఎత్తిపోతలు ప్రారంభించి రైతులకు నీరు అందివ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఏ రోజు కూడా రైతు మొగులుకు ముఖం పెట్టి చూడలేదని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతు వర్షాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రైతులకు సరిపడా యూరియా కూడా అందించడం లేదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎరువుల ధరను పెంచి రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపిలు ఒకరికి ఒకరు రక్షణ కవచంలా నిలుస్తున్నాయని, ఎప్పటికైనా రైతులకు రక్షణ కల్పించి రైతు సంక్షేమ పాలన కొనసాగించేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు దగ్గరగా వస్తున్న ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా నియమించకపోవడం రైతుల పట్ల కాంగ్రెస్కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. కెసిఆర్,హరీష్ రావుల నేతృత్వంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడతామన్నారు. తెలంగాణ ప్రాంతంపై, ప్రజలపై ఆంధ్ర నాయకుల అవహేళనలు ఎక్కువయ్యాయని, వీటిని మానుకోవాలని,నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రాజెక్టుల ద్వారా ప్రభుత్వం రైతులకు నీరు అందించాలని, లేనిపక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వంలో మోటర్లు ఆన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ కాపాడుకోవడం గురించి ఆలోచించడం మాని ప్రజా పాలనపై దృష్టి సారించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో నంగునూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, కౌన్సిలర్ సుందర్, నాయకులు మోహీజ్, ఎల్లయ్య, బాబు, సతీష్, ఆకుబత్తిని, రాము, గోరేమియా పలువురు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు విధిగా నిర్వర్తించాలి

- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట టౌన్, జూలై 14 (సిరి న్యూస్) :** సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అసిఫ్ సోమవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ అభినందించి శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.



# జిల్లా మహాసభలను జయప్రదం చేద్దాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**సిద్దిపేట టౌన్,జూలై 14 (సిరి న్యూస్):** ఈ నెల 16న హుస్నాబాద్ లో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) సిద్దిపేట జిల్లా నాల్గవ మహాసభలు జరగనున్నాయని,ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి మహాసభలు జరుపుకుంటామని,అందులో భాగంగా సిపిఐ సిద్దిపేట జిల్లా మహాసభలు హుస్నాబాద్ లో జరగనున్నాయని, ఈ నెల 16న మహాసభల సందర్భంగా హుస్నాబాద్ లో అంబేద్కర్ చౌరస్తానుండి కెజేఆర్ గార్డెన్ వరకు పార్టీ కార్యకర్తలతో ప్రదర్శన ర్యాలీ జరుగుతుందని,అనంతరం మహాసభ ను నిర్వహించుకుంటామని తెలిపారు..ఈ మహాసభలకు ముఖ్య అతిథిలుగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు,జాతీయ కార్యవర్గ సభ్యులుచాడ వెంకట రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ హాజరవుతారన్నారని,ఈ మహాసభలలో పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన చేస్తామని,నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని ఆయన తెలిపారు.

# కళాశాలల సమయానికి బస్సులు లేక ఇబ్బందులు

- దోమడుగు వద్ద రాస్తారోకోకు దిగిన విద్యార్థులు



**గుమ్మడిదల, జులై 14 (సిరి న్యూస్):** కళాశాల సమయానికి బస్సులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు రాస్తారోకోకు దిగారు. సోమవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు గ్రామం వద్ద నర్సాపూర్ బాలానగర్ ప్రధాన రహదారిపై విద్యార్థులు రాస్తారోకో చేశారు. పాఠశాల మరియు కళాశాల విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నాటి నుండి బస్సులను సరైన సమయంలో నడపకపోవడంతో పాటు బస్సులు కూడా తక్కువ సంఖ్యలో నడుపుతున్నందున తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు తెలిపారు కళాశాలల సమయానికి చేరుకోలేక పోవడంతో ప్రతినిత్యం కళాశాల నుండి ఇంటికి తిరిగి రావడం లేదా చివాట్లు పడే పరిస్థితి వస్తుందని విద్యార్థులు తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నపించిన సమయానికి బస్సులను నడపకపోవడంతో పాటు అదనపు బస్సులను పెంచడం లేదని తెలిపారు. ఆందోళన చేసిన సమయంలో మాత్రమే స్పెషల్ గా బస్సులను వెయ్యడం తిరిగి వాటిని తీసివేయడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని విద్యార్థిని విద్యార్థులు కోరారు.

- సింగూరు నుండి ఘనపూర్ ప్రాజెక్ట్ కు నీళ్లివ్వాలి
- లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు నిర్వహిస్తాం
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

# సాగునీటిని విడుదల చేయాలి



**నర్సాపూర్, మెదక్ టౌన్ జులై 14 (సిరి న్యూస్)** : జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ కు సోమవారం వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మె ల్యే పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీ తా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రైతు లు,జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టు కు సాగునీటిని విడుదల చేయా లని లేదంటే మెదక్,నర్సాపూర్ నియోజక వర్గాల రైతులతో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. మెదక్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరు వా త రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాటికి మాటి మాటికి,సిద్దిపేట, గజ్వేల్,సిరిసిల్లా అంటారే, తప్ప ఇక్కడి రైతుల పరిస్థితి పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శించారు. సింగూరులో నీళ్లు ఉన్నపటికీ ఘనపూర్ ప్రాజెక్టు కు 0.4 టీఎంసీలు వాటాగా రావాల్సినవి విడుదల చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం హాయంలో సమయానికి నీళ్లు వదిలిపించామని చెప్పారు. గత పది సంవత్సరాల్లో రైతులు ఎన్నడు రోడ్డెక్కిన పరిస్థితి లేదు అన్నారు. సింగూరు, కాళేశ్వరం జలాలు, కొండపోచమ్మ సాగర్ నుండి హాల్దీ ప్రాజెక్టుకు సాగు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## ప్రోటోకాల్ పాటించండి

నర్సాపూర్ నియోజక వర్గంలో దుబ్బాక నియోజకవర్గం లోని నార్సింగ్,చేగుంట, గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మండలాలలో అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలను కాదని ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఎమ్మెల్యేలు కానీ అధికార పార్టీ ఇన్చార్జీలు నాయకులు చేస్తున్నారని, అధికారులు ప్రోటోకాల్ పాటించండం లేదని కలెక్టర్ కు పిర్యా దు చేశారు. ఎమ్మెల్యేకు ఎస్కార్ట్ ఇవ్వకుండా అధి కార పార్టీ నేతలకు పోలీస్ లు ఎస్కార్ట్ ఇస్తున్నారని మండి పడ్డారు. ప్రోటోకాల్ విషయంలో సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం జరగకుండా చూడాల ని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి,లావణ్య రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్, న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్, శ్రీనివాస్, మాయ మల్లే శం, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్, మెదక్ నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రథమ కర్తవ్యం




- మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్

**అల్లాదుర్గం. జూలై 14 (సిరి న్యూస్)** : శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ప్రథమ కర్తవ్యం అని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, రెండు బులోరా వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంటింటా ఆధార్ కార్డుల ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం, రక్షణ కోసం పోలీసులు నిరంతరంగా సేవలందిస్తున్నారని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందరూ సహకరిస్తేనే ప్రశాంత వాతావరణం నెలకొంటుందని , చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో అనుమానితులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. అనంతరం సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని సూచించారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంకు వివరాలు తెలుపవద్దని అనవసర యాప్లను డౌన్లోడ్ చేయరాదని పేర్కొన్నారు. గంజాయి , డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.. వాహనాలకు సంబం ధించి సరైన పత్రాలు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని కోరారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శంకర్ తోపాటు , పదిమంది వివిధ మండలాల ఎస్సైలు, 110 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనమహోత్సం



**రామంపేట జూలై 14 (సిరి న్యూస్):** ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్.ఆర్.ఓ అంబర్ సింగ్ గారు, వనమహోత్సవం మరియు చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదని ,చెట్లు మాత్రమే చెడును తీసుకొని మంచిని ఇస్తాయని. మానవులు వదిలేటటువంటి కార్బన్డయాక్సైడ్ ను తీసుకొని ,ఆక్సిజన్ మానవులకు ఉపయోగపడేటటువంటి ఆక్సిజన్ ఇస్తాయని ఇనుము ఎలా అయితే అయస్కాంతాన్ని ఆకర్షిస్తుందో ఆ విధంగా చెట్లు మేఘాలను ఆకర్షించే వర్షాలను కురిపింప చేస్తాయని ప్రతి రోజు మానవుడికి మూడు సిలిండర్ల ఆక్సిజన్ అవసరం ఉంటుందని ఒక సిలిండర్ విలువ 700 రూపాయలు అయినట్లయితే రోజుకి 2100 ఖర్చు అవుతుందని సంవత్సరానికి 7,66,500 అలాంటి ఆక్సిజన్ ని మనం ఉచితంగా తీసుకోగలుగుతున్నాం. అందరికీ ఆక్సిజన్ సిలిండర్ల అవసరము పడితే సిలిండర్లు దొరకక ఏ విధమైనటువంటి క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుందో కరోనా సమయంలో అందరం చూసినటువంటిదే కాబట్టి చెట్లను నాటడం వాటిని సంరక్షించడం చెట్లతో పాటుగా అడవిని, జంతువులను ,నీటిని పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థి అమ్మ పేరు పైన ఒక చెట్టును నాటాలని అమ్మను ఏ విధంగా చూసుకుంటారో ఆ చెట్టు ని ఆ విధంగా చూసుకోవాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. అమ్మ పేరు పైన చెట్టు నాటడం అనేది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు చెప్పినటువంటి నినాదం. క్రమం తప్పకుండా మనం అందరం పాటించాలని చెప్పడం జరిగింది. మంజీరా పాఠశాలలో ఎఫ్ఆర్ఓ అంబర్ సింగ్ గారు, డిప్యూటీ ఎఫ్ ఆర్ వో శ్రీనివాస్ గారు ,గీత ,కృష్ణ గారు చెట్లను నాటడం జరిగింది .విద్యార్థుల చేత మొక్కలు నాటించడం జరిగింది. పాఠశాల కరెస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, ప్రిన్సిపల్ సురేష్ ,అనిల్ ,శ్రీశైలం పాల్గొన్నారు.

# నిందితులను అరెస్టు చేయాలి

- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు విన్నపం



**శివంపేట్ జులై 14 (సిరి న్యూస్) :** శివ్వంపేట పేట మండలం బిజిలిపూర్ దళితుల పై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు బాధితులు విన్నవించారు.అనంతరం ఎస్పీ కార్యాలయంలో అడిషన్ ఎస్పీ మహెందర్ కలిసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. ఈ సందర్బంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,జిల్లా నాయకులు పంచమి చంద్రం,హ్యూమనిస్టు లక్ష్మణ్ లు మాట్లాడుతూ తొలి ఏకాదశి పండుగ నాడు దళిత యువకులు రాంచరణ్( 17),సాయి వర్ధన్( 17) లు స్థానిక కిరాణా షాపులు వస్తువులు తీసుకొని తిరిగి వస్తుండగా దళితేతరుడైన తుమ్మల మధు అనవసరంగా జోక్యం చెసు కొని దూషించి దాడికి పాల్పడ్డారు.విషయం తెలుసుకొని అక్కడికి వెళ్ళిన అన్నదమ్ములైన పెద్దళ్ళో నవిన్, ప్రవిణ్,ప్రభులు మధును నిలదిసి ప్రశ్నించగా మిగతా మరో 20 మందికి దళితేతరులు వాళ్ళ పై సైతం దాడి చెశారన్నారు.అడ్డం పొయిన దళిత మహిళ శ్యామల ఆమె భర్త ఆశయ్యలను సైతం కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డారన్నారు.అదె రోజు బాధితులు శివ్వంపేట పోలీస్ స్టేషను వెళ్ళగా బాధితులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చెయించారన్నారు.బాధితుల పి ర్యాదు మేకు తుమ్మల మధు మరో అయిదుగురి పై పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినందున నిందితులను అరెస్టు చెసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కేసును ఉపసంహరించుకొవాలని బాధితుల పై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. రాజి చెసుకొకపొతే సామాజిక బహిష్కరణ చెస్తామని హెచ్చరిస్తున్నందున పొలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలన్నారు. దళిత మహిళ బిసిలను నాటు వెయడానికి పనికి పిలువగా మేము రామని మితో మాట్లాడితే ,మీకు పనికి వస్తే జారిమాన వెస్తారట అని ఒ బిసి మహిళ దళితుల పనికి రా లేదన్నారు. దళితులపై దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. సామాజిక బహిష్కరణ కు పాల్పడే ప్రమాదం వున్నందున జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లు గ్రామాన్ని సందర్శించి పౌర హక్కు ల దినోత్సవాన్ని నిర్వహించి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధి తుడు నవిన్ పవన్, ప్రభు, ప్రవీణ్, వేణు, అఖిల్, శ్రీను, పోచయ్య, ముత్యాలు, పాల్గొన్నారు



# దళిత నేత దారుణ హత్య !?

**కొల్చారం, సిరి న్యూస్:** దళిత నేత కాంగ్రెస్ నాయకుడు మరెల్లి అనిల్ (28) సోమవారం రాత్రి మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం సమీపంలో అనిల్ ను దారుణంగా హత్యగు గుర్రైనట్లు తెలుస్తోంది. హైదరాబాద్ గాంధీభవన్ నుండి పైతర గ్రామానికి వస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు హత్య చేసినట్లు సమాచారం. ఘటన స్థలి వద్ద తుపాకీ తూటాలు కనుగొన్నట్లు సమాచారం. గాయపడ్డ అనిల్ ను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న దళిత సంఘాలు అభిమానులు భారీ ఎత్తున ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన నెలకొంది. పోలీసులు సమగ్ర విచారణ జరుగుతున్నమని వివరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 14 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది.

జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకే పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

# మొక్కుబడిగా వన మహోత్సవం

- కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని అధికారులు



**మనోహరాబాద్, జులై 14. సిరి న్యూస్:** వన మహోత్సవ కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులతో పాటు, పరిశ్రమల యజమానులను, ప్రజలను భాగస్వాములను చేసి విరివిగా మొక్కలు నాటి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయన ఆదేశాలను స్థానిక అధికారు లు అవేమీ పట్టించుకోకుండా మొక్కుబడిగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో ఉన్న అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో పరిశ్రమ యజమానులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి ఎంపీడీవో రవీందర్, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో ఆదినారాయణ లు మొక్కలు నాటారు. సరిగ్గా నెల రోజుల క్రితం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మనోహరాబాద్ లో ఉన్న ఐటీసీ పరిశ్రమలో మొక్కలు నాటారు. ఈ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరిని బాధ్యులుగా పరిశ్రమల ప్రాంగణంలో, ఇతర స్థలాలలో విరివిగా మొక్కలు నాటాలని అధికారులకు పిలుపునిచ్చారు. కానీ నెలరోజులైనా ఈ వన మహోత్సవ కార్యక్రమానికి అధికారులు దూరంగా ఉన్నారు. మొక్కుబడిగా మాత్రం అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో మొక్కలు నాటి చేతులు దులుపుకున్నారు.

# సమస్యల వలయంలో మూడవ వార్డు



- పెరుకుపోతున్న మురికి కాలువలు, చెత్తాచెదారం
- వెలగని విద్యుత్ దీపాలు
- పందులు,కుక్కలు స్వైర విహారం

**రామయంపేట జూలై 14 (సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు సమస్యల వలయంలో విలవిలలాడుతోంది. ప్రతిరోజు పందులు, కుక్కలు స్వైర విహారం చేయడంతో పాటు పేరుకుపోయిన మురికి కాలువలు తీయకపోవడంతో దోమలు విపరీతంగా వస్తున్నాయని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగియడంతో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించి పరిపాలన కొనసాగించడం జరుగుతుంది. దీంతో తూతు మంత్రంగా వార్డు అధికారులు రావడం పోవడం తప్ప సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపలేక పోతున్నారని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పారిశుద్ధ్యం లోపించి గోల్పర్తి గ్రామంలో విష జ్వరాలతో పాటు డెంగ్యూ వ్యాధి బారిన ప్రజలు పడిన విషయం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా కాలనీలో ప్రధాన రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ విషయంలో అధికారులకు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరు వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప సమస్య పరిష్కరించడానికి ముందుకు రావడం లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు.. రొయ్యల హరి ప్రసాద్. మూడో వార్డులో ప్రధానంగా వెంకటేశ్వర నగర్ కాలనీతో పాటు హమాలి కాలనీ తో పాటు వార్డులో పారిశుద్ధ్య సమస్యలతో పాటు వీధి దీపాలు సమస్యలు ఉన్నాయి. పన్నులు వసూలు చేయడంలో ఉత్సాహం చూపించే అధికారులు సమస్య పరిష్కరించడానికి ముందుకు రాకపోవడం పట్ల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



**వెల్దుర్తి జులై,14 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన గుంటక భావనను, రెండో స్థానంలో వచ్చిన హనుమాద్రి చంద్ర వర్ధన్ మూడో స్థానంలో వచ్చిన జగ్గ శ్రీ చరణ్ లను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి యందు నగదు పురస్కారంతో కట్ల సత్తయ్య మెమోరియల్ ట్రస్టు అధ్యక్షురాలు స్వరూప విద్యార్థులను సన్మానించారు. అలాగే జిల్లా స్థాయిలో కామిక్ కాంపిటేషన్ యందు ప్రథమ స్థానం పొందిన శ్రీ కీర్తనలను మరియు ఆరు నుంచి పదవ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు వచ్చిన విద్యార్థులను కూడా సన్మానించడం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి గ్రామానికి పేరు తేవాలని మరియు ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా ఇవ్వడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యుడు కట్లే నరేందర్, తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మీకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మండల విద్యాధికారి ఏ. యాదగిరి మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి, రాము ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు అలాగే కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు స్వరూప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, నరసింహులు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయులకు శిక్షణ



**శివంపేట్ జులై 14 (సిరి న్యూస్) :** నూతన ఆవిష్కరణలకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి * నేడు స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మళ్లించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జిల్లాలో 25 పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయనైనదని ప్రతి పాఠశాలకు 10 లక్షల రూపాయల విలువైన రోబోటిక్స్ తో పాటు అధునాతన ప్రయోగ పరికరాలను అందజేశారనీ అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా సైన్స్,టెక్నాలజీ, గణితం మరియు ఇంజనీరింగ్ సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించవచ్చునని అన్నారు కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేయగా ఈ కేంద్రంలో 12 పాఠశాలల సంబంధించిన 36 మంది ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణను ఇవ్వనున్నట్లు తెలియజేశారు ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో విద్యార్థులచే చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ బాలచంద్రం రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు

# ప్రణాళిక బద్ధంగా ల్యాబులు నిర్వహించాలి

- మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్




**మెదక్ టౌన్ జులై 14 (సిరి న్యూస్) :** అటల్ టింకరింగ్ ల్యాబ్ లను జిల్లాలో ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో రెండు రోజులపాటు ప్రారంభమైన శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు సైన్సును ప్రయోగశాలకు అనుసంధానం చేస్తూ, నిత్యజీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ ప్రయోగశాలను నిర్వహించుకుంటూ బోధించాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ ప్రయోగాల ద్వారా బోధించాలని ఉపాధ్యాయుల ఉద్దేశించి కోరారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ జిల్లాలోని 30 పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సైన్స్, గణితం ఉపాధ్యాయులకు ల్యాబ్ నిర్వహణపై అవగాహన కల్పించడానికి రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోర్స్ డైరెక్టర్ సుదర్శన్ మూర్తి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణలత మరియు రిసోర్స్ పర్సన్ స నవీన్, కిరణ్ లతో పాటు 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు ఇవ్వాలి

- వ్యవసాయ ఏవో నాగమ కృష్ణ



**పెద్ద శంకరంపేట జులై 15 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి ఏవో నాగమకృష్ణ విక్రమ్పేట్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు మన గ్రోమోర్ జగదాంబ ఫర్టిలైజర్ షాపులలో డి ఏ పి కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను పరిశీలించారు నాగమ కృష్ణ మాట్లాడుతూ వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు మండల్ లో 150 మెట్రిక్ టన్నులు యూరియా 20 మెట్రిక్ టన్నుల డిఎపి 148 మెట్రిక్ టన్నుల పొటాషియం అందుబాటులో ఉందన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో మీ సేవను సీజ్ చేసిన మండల తహసీల్దార్



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలో గల నాల్ సాబ్ జాబ్ గడ్డ లో గల ఆరిఫ్ కమ్యూనికేషన్ లో గత నెలలో తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు అని ఫిర్యాదు విచారణ జరిపి జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో ఆదేశాల మేరకు సోమవారం జప్తు చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని తాసిల్దార్ జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జయరాం మాట్లాడుతూ ఇకపై ఏ మి సేవలోనైనా తప్పుడు దృవపత్రాలపై జాగ్రత్తగా ఉండాలని, లేనిచో క్రిమినల్ కేసులు పెట్టి జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. వీరి వెంట సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ మహేష్, ఈడీఎం ఉదయ్, మున్సిపల్ అండ్ రెవెన్యూ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



- స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సన్నాహక సమావేశం
- పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## కలిసి కట్టుగా ముందుకు నడవండి

**పటాన్ చెరువు, జూలై 14 (సిరి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీపీసీసీ ఇంచార్జ్ లు, వైస్ ప్రెసిడెంట్ లు, జనరల్ సెక్రటరీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో నీలం మధు ముదిరాజ్ కూడా పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు అంతా విభేదాలను పక్కన పెట్టి, సమిష్టి కృషితో పని చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల పనితీరు ఆధారంగానే టికెట్ల కేటాయింపు జరుగుతుందని తేల్చి చెప్పారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రమాద బాధితుడికి బాలాజీ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

- రూ. 33,116లు బియ్యం సంచి అందజేత



**పటాన్ చెరువు, జూలై 14 (సిరి న్యూస్):** రామచంద్రాపురం లో నివాసం ఉంటున్న రావుల నంద కిషోర్ రెడ్డి కి బాలాజీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ రూపాయలు 33,116,తో పాటు ఒక బియ్యం సంచి ని సోమవారం నాడు అందజేసింది. స్థానికంగా నివాసం ఉండే బీ టెక్ చదివిన పేద విద్యార్థి రావుల నంద కిషోర్ రెడ్డి చదువుతూ కుటుంబ అవసరాలకు కోసం ర్యాపిడో లో బైక్ నడుపుతున్నారు. రెండు రోజుల కిందట రోడ్డు ప్రమాదం లో గాయపడ్డారు. తండ్రి లేని తనకు ఆర్థిక. హాస్పిటల్ ఖర్చులు వారి ఆర్థిక స్థోమత మించి పది లక్షల రూపాయలు అయినవి. ఈ విషయాన్ని గమనించిన బాలాజీ ఫౌండేషన్ అధ్యక్షులు బలరాం తన మిత్రబృందం, తనకు తెలిసిన ఆత్మీయులకు తెలిపారు. వారు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తం రూ.33,116/-డబ్బును బాధిత కుటుంబ సభ్యులు రావుల లక్ష్మి దేవికి సోమవారం నాడు డబ్బులను అందజేశారు. అలాగే కుటుంబ సభ్యులకు కమిటీ తరపున మేము ఉన్నామని ధైర్యం కల్పించి నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మనం ఆపదలో ఉన్న వారికి సహాయం చేసినప్పుడు అది మనకు ఏదో రూపంలో తిరిగి లభిస్తుంది అని "మానవ సేవయే మాధవ సేవ" అని, శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆపదలో ఉన్న వారికి ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీం చారిటీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆటుగారి అనిల్ లడ్డు, గండికోట రవి, ప్రమోద్, భరత్, అఖిల్, ఆదర్శ్, పలువురు పాల్గొన్నారు.



# రూ.20 కోట్లతో పటాన్‌చెరులో ఆడిటోరియం

- పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూలై 14 (సిరి న్యూస్):** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో చేపడుతున్న ఆడిటోరియం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఆధునిక వసతులతో అందరికీ ఉపయోగపడేలా 4000 మంది సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, తెలంగాణ గొప్పతనాన్ని విశ్వవ్యాపితం చేసిన దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరుని ఆడిటోరియానికి పెడుతున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు పీవీ నరసింహారావు గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు, సమీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా 6000 స్క్వేర్ ఫీట్స్ సామర్థ్యంతో రెండు అంతస్తుల్లో 2 వేల మంది చొప్పున 4 వేల మంది సీటింగ్ సామర్థ్యంతో పాటు ఆధునిక సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని అందంగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణానికి గతంలో ఎం ఎస్ ఎన్ ఫార్మా పరిశ్రమ 8 కోట్ల రూపాయలు, అరబిందో సంస్థ రెండు కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి నుండి నాలుగు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వివిధ పరిశ్రమల సహకారంతో మిగిలిన 6 కోట్ల రూపాయల నిధులు ఆడిటోరియం అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ నరేందర్ ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది మంది దొంగల ముఠా అరెస్ట్,రిమాండ్

- రోజంతా చెత్త సేకరణ, రాత్రి పడితే చాలు దొంగతనాలు



**అమీన్ పూర్ జులై 14 (సిరి న్యూస్):** అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్కులో కాంటినెంటల్ బిల్డింగ్ సంస్థవారి నిర్మాణంలో ఉన్న భవనం షెడ్డులో భద్రపరిచిన 5 లక్షల విలువ చేసే 600 సెంట్రింగ్ మెటీరియల్ ను దొంగలించిన దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ పంపిన అమీన్ పూర్ పోలీసులు, ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతు ఓఆర్ఆర్ సమీపంలో అనుమానాస్పదంగ తిరుగుతున్న ఒక ఆటో ను ఆపి దాంట్లో వెళుతున్న వారిని తమదైన శైలిలో విచారించగా నేరస్తులు నేరాన్ని ఒప్పుకున్నారని, ఈ నేరస్తులలో ఏడు మంది మహిళలు ఇద్దరు పురుషులు కలిసి ముఠాగ ఏర్పడి రోజంతా చెత్త సేకరణ చేస్తూ పరిసర ప్రాంతాలను రెక్కి నిర్వహిస్తూ రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతుంటారని తెలిపారు, ఈ నేరస్థులపై ఇంతకుముందు కూడా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు మీడియా సమావేశంలో తెలిపిన డిఎస్పి ప్రభాకర్.




# యువతకు ఉపాధి కల్పించాలి

- వన మహోత్సవం శాఖల వారి టార్గెట్ పూర్తిచేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- 14 నుండి 18 వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు
- మండల ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు వసతి గృహాలు తనిఖీ చేయాలి
- ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 14 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ,పట్టణ ప్రాంత నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రారంభించిన దీన్ దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ప్రధాన మంత్రి దీన్ దయాల్ అజీవీక యోజన కార్యక్రమం పై సంగారెడ్డి మున్సిపాలిటీలో యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు డొమెస్టిక్ వర్కర్లు వేస్టు మేనేజ్మెంట్ వర్కర్లకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణా కార్మికులు, నిర్మాణ కార్మికులు ,గృహ కార్మికులు, వ్యర్థ పదార్థాల నిర్వాహకులు, సంరక్షణ కార్మికులకు ఈ పథకం ద్వారా బ్యాంకుకు సంబంధించిన రుణాలు సకాలంలో అందించాలన్నారు. టార్గెట్ ను చేరుకు నేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ పేదలకు ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలతో కలిపి ఈ పథకం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 50శాతం కన్నా తక్కువ ప్రారంభమైన మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి లబ్ధిదారులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ పనులు ప్రారంభమయ్యేలా చర్యలుతీసుకోవాలన్నారు. జిల్లాలో వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంప్రారంభమైందన్నారు. మొక్కలు నాటడానికి ఫిట్టింగ్ అండ్ ప్లాంటేషన్ సంబంధించి వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ, నాటిన ప్రతి మొక్క సంరక్షణ కోసం చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల వారీగా మండల సమాఖ్య సమీక్ష నిర్వహించి వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు విధిగా వసతి గృహాలను తనిఖీ చేయాలని సేఫ్టీకి సంబంధించి ఆహార నాణ్యతకు సంబంధించి విధిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వారంలో ఒకరోజు ప్రత్యేక అధికారులు కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. అటవీశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు శాఖల వారీగా వన మహోత్సవం సిద్ధం చేయాలన్నారు. ఈనెల 14 నుండి 18 వరకు అన్ని మండలాలలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషి చేయాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు అందించిన లక్ష రూపాయల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కొల్లూరు టు బిహెచ్కె గృహాలు పరిశీలించడం జరిగిందన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ లో వార్డు ఆఫీసర్లతో గృహజ్యోతి దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రజావాణికి 76 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 14 (సిరి న్యూస్) :** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, వివిధ శాఖల జిల్లా



అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ జూలై 14 (సిరి న్యూస్) :** ఖేడ్,పట్టణ పరిధిలోని చిరు వ్యాపారులతో కలిసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్, సంజీవరెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నారాయణఖేడ్ పట్టణంలో ఎక్కువ ప్రజలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కోనసాగిస్తున్నారని వారికోసం ప్రభుత్వం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సహించే విధంగా ఉండాలని స్ట్రీట్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. తదనంతరం ఎమ్మెల్యే పలు చిరు వ్యాపారుల వద్ద కు వెళ్లి వారి ఉపాధి ఎలా ఉందో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన త్రిష దామోదర్ రాజనర్సింహా



- మాటరాని బాలుడికి స్పీచ్ థెరపీ
- శిక్షణ కోసం రూ. 1,70 లక్షల సాయం

**రేగోడ్ (ఆందోల్) జూలై 14 (సిరిన్యూస్)** : నోటి మాట రాక ఇబ్బంది పడుతున్న బాలుడికి స్పీచ్ థెరపీ శిక్షణ స్కూల్ లో అడ్మిషన్ చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు త్రిష దామోదర రాజనర్సింహ. సోమవారం తనను కలవడానికి వచ్చిన రేగోడు మండలం పెద్దతండాకు చెందిన జాన్సన్ అనే బాలుడికి నోటిమాట రాక ఇబ్బంది పడుతున్నాడు. అతని తల్లిదండ్రులు రాజనర్సింహ్మా ఫౌండేషన్ అధినేత త్రిష రాజనర్సింహ్మను కలిసి ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఆమె స్పీచ్ థెరపీ కోసం నిజాంపేట్ లోని ప్రముఖ స్పీచ్ థెరపీ స్కూల్ పినాకిల్ స్పీచ్ థెరపీ స్కూల్ లో శిక్షణ కోసం అడ్మిషన్ ఇప్పించారు. స్పీచ్ థెరపీ కోసం పినాకిల్ సంస్థ ఇచ్చిన రూ.1.70 లక్షల చెక్కును తన తండ్రి, మంత్రి దామోదర్ రాజనర్సింహా జాన్సన్ తల్లిదండ్రులకు ఇప్పించారు. తమను ఆదుకున్నందుకు మంత్రి దామోదర్‌కు, త్రిషకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**నారాయణఖేడ్ జూలై 14 (సిరి న్యూస్)**: నారాయణాఖేడ్ మండల పరిధిలోని అంత్వర్ గ్రామంలో సోమవారం టీజీ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలనే ఉద్దేశంలో భాగంగా ఇళ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనికీ 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే లబ్దిదారులు ఉంటే ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు..ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ది దారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామం లో నూతన సీసీ రోడ్డు నిర్మాణనికి భూమి పూజ చేసినా చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సంగమేశ్వర్ పాటిల్, ప్రసన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి,శంకర్ ముదిరాజ్,తదితర ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

# హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా మధుసూధన్

**హత్నూర, జులై 14 (సిరి న్యూస్)** : హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్-ఇండియా తరఫున సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గుండా మధుసూధన్ ఎన్నికయ్యాడు. సోమవారం ఈ సందర్భంగా ఆయనకు సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ ఎం.శ్రీలత, తెలంగాణ చైర్మన్ వరలక్ష్మి నియామక పత్రాన్ని అందజేసి గుండా మధుసూధన్‌కు బాధ్యతలు అప్పగించారు. సామాజికంగా, వ్యక్తిగతంగా బాధితుల తరపున అవిశ్రాంతంగా పోరాటం చేసి వారి హక్కులను కాపాడటమే ధ్యేయంగా కృషి చేస్తానని గుండా మధుసూధన్ తెలిపాడు. మానవ హక్కులను ఏ ఒక్కరు కాలరాసినా బాధితుల తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశాడు. సమాజంలో ఏ రకమైన బాధితులు ఉన్నా, తమ దృష్టికి సమస్యను తెచ్చినట్లయితే వెంటనే న్యాయపరమైన పోరాటం చేసి వారికి అండగా నిలుస్తామని మాట ఇచ్చాడు. ఎంతో గురుతరమైన ఈ బాధ్యతను తనపై విశ్వాసంతో ఉంచిన సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపాడు. రానున్న రోజుల్లో భారత మానవ హక్కుల సంరక్షణ సంస్థను అభివృద్ధి బాటలో తీసుకువెళతానని హామీ ఇచ్చాడు. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని, మానవ హక్కులపై అవగాహన కల్పిస్తానని తెలిపాడు.



# ఓవర్ లోడ్‌తో జారిపడిన లిఫ్ట్

- మహిళా వర్కర్స్‌కి గాయాలు

**రామచంద్రాపురం: జూలై 14 (సిరి న్యూస్)** : రామచంద్రాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ముందున్న స్రవంతి సిల్క్స్ అనే బట్టల షాపులో ఓవర్ లోడ్ కారణంగా లిఫ్ట్ ఒక్కసారిగా జారి పడడంతో అందులోని మహిళలలకు గాయాలయ్యాయి.నిర్మళ అనే మహిళ కొత్త షాపును ప్రారంభించబోతున్నారు. ఈ క్రమంలో కొత్త షాపులోకి బట్టల అన్ ప్యాకింగ్ చేసేందుకు ఆదివారం రాత్రి లేడి వర్కర్లు అక్కడ పనికి వచ్చారు. పై ఫ్లోర్‌లోని బట్టల గోడౌన్ నుండి కింది ఫ్లోర్‌కు 13 మంది పనివాలు వస్తున్న క్రమంలో ఓవర్ లోడ్ అవ్వడం వల్ల లిఫ్ట్ ఒక్కసారిగా జారి పడింది. ఈ సంఘటనలో అందులో ఉన్న ఐదు మంది మహిళలకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గాయపడిన వారిని దగ్గరలో ఉన్న పనేషియా హాస్పిటల్‌కు తరలించారు. తక్కువ ఎత్తులో నుంచి లిఫ్ట్ పడటం వల్ల ప్రమాద తీవ్రత తక్కువగా జరిగిందని అదే రెండో ఫ్లోర్ నుండి పడి ఉంటే ప్రాణనష్టం జరిగేదని, ఇలాంటి సంఘటనలపై పోలీసులు విచారణ చేపట్టి భాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత నమోదు ముమ్మరం




**గుమ్మడిదల జూలై 14 (సిరి న్యూస్)** : 2025-26 సంవత్సరానికి సంబంధించి పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత నమోదు వారోత్సవాల్లో భాగంగా గుమ్మడిదల మండలంలోని అన్నారం, బొంతపల్లి, గుమ్మడిదల, కానుకుంట, లక్ష్మాపూర్, మొల్లగూడ, వీరారెడ్డిపల్లి, మంబాపూర్ పాఠశాలలో ని ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షుడు ఆకుల మానయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్, ప్రధానకార్యదర్శి విజయ్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పౌలీనా, సుబ్బలక్ష్మి , నీరజ , రాష్ట బాధ్యులు ఉదయ్ కుమార్, శ్రీదేవి, ప్రభాకర్ రెడ్డి, అప్పిరెడ్డి, రాజేందర్, రైనా, నాగభూషణ్ రావు, ప్రభాకర్ రావు, ప్రదీప్ కుమార్, రామచంద్రారెడ్డి, జిల్లా బాధ్యులు టేకులపల్లి సునీత, సురేష్, మండల బాధ్యులు మురళీ, ఝాన్సీ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషిచేస్తాం



**హత్నూర, జులై 14 (సిరి న్యూస్)** : హత్నూర తహసిల్దార్ కార్యాలయం సమావేశ మందిరంలో మండలానికి చెందిన వివిధ శాకాల వారి నుండి ప్రజావాణి ఏర్పాటు చేశారు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఫర్హీన్ షేక్ మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన వారి కోసం ప్రతినెల సోమవారం ప్రజావాణి నిర్వహిస్తాము వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయీ లోపరిశీలిస్తాము. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు 1నీటిపారుదల శాఖ దరఖాస్తులు రాగా అందులో ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు ఏమి రాలేవని తెలిపారు. దరఖాస్తులలో పేర్కొన్న సమస్య హత్నూర గ్రామం నడిమి చెరువు సర్వేనెంబర్ 367 పంట కాలువను అడ్డుకోవడానికి దరఖాస్తు పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, ఎం ఏ ఓ, ఎంఈఓ , ఏ ఈ నీటి పారుదల శాఖ , ఏ పీ ఎం తదితర వివిద శాఖ అధికారులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.